

నెల్లూరు రూరల్ డిఎస్పీ కాసు వీరారెడ్డి కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి ఎంటెక్; అశ్వని - బిఇల వివాహం 12తేది బివిఆర్ పెట్రోల్ బంకు దగ్గర కొత్తగా కట్టిన నాయుగండ్ల బ్రహ్మయ్య ఎసి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

పత్రికలలో దాదాపుగా ప్రతి రోజూ వ్యతిరేక వార్తలు రావడం పట్ల కేంద్ర కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రిని సంజాయిషీ కోరినట్లు తెలుస్తున్నది. దానితో ఆయన వారికి ఒక నివేదిక తయారు చేసి పంపారు. సోనియా గాంధీ వరద బాధితుల పరామర్శకు రావడాన్ని కూడా వంకరగా చిత్రించిన వార్తలను వుదహరిస్తూ, మీ పర్యటన విషయంలోనే తెలుగు పత్రికలు ఎట్లా వ్రాశాయో చూడండి, దీన్నిబట్టే ఈ పత్రికలు నా మీద వ్రాసే వార్తలలోని వాస్తవాలను మీరు అర్థం చేసుకోవచ్చు అని ఆ నివేదికలో వివరణ ఇచ్చారట.

మొత్తం మీద దిన పత్రికలతో వేగడం ముఖ్యమంత్రికి అలివికావడం లేదు. పత్రికలను పట్టించుకోబని లేదు అని ఇటు అధికారులకు, అటు మంత్రులకు కూడా ధైర్యం చెప్తున్నప్పటికీ, ఈ సమస్యను ఎక్కువ కాలం కొనసాగించడం మంచిది కాదన్న భావన ఆయనలో ఏర్పడిందని; పరిష్కారం ఏది అన్నదే తేలక మదన పడుతున్నారని అంతరంగికులు చెప్తున్నారు.

## రాజశేఖర్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

దీనికి రెండు పత్రికల నుండీ సానుకూల సమాధానం వచ్చినట్లు లేదు. ఒక పత్రికా యాజమాన్యమైతే, రాయబారానికి వచ్చిన దూతతో చాలా కఠినంగా మాట్లాడారట. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నంత వరకు మా ధోరణి మారదు, ఈ రాయబారాలు అవసరం లేదు అని నిక్కచ్చిగా తేల్చి చెప్పారట. ప్రకటనలు కావాలి, పనులు కావాలి అంటే ఏదో ఒక రకంగా కోరికలు తీర్చవచ్చు గానీ, ముఖ్యమంత్రిగా వుండడానికే లేదు అని షరతు పెడితే, ఇక వారితో మాట్లాడేది ఏమి వుంటుంది? ఈ పత్రికల పొగరు అణచడానికి మార్గాలేవి వున్నాయో వెతుక్కోవడం తప్ప! ఇప్పుడా పనిలోనే వున్నారు ముఖ్యమంత్రి.

**జమీన్‌రైతు**

వెంకటరమణ విలాస్ పిడ్డెసైన,
బొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354



శ్రీ వై.వి.సురేష్‌కుమార్
ఎపిఎస్‌పిడిసిఎల్
లైన్‌మెన్, జొన్నవాడ, కావలి డివిజన్

**శుభాకాంక్షలు**

విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలందించి సూపరింటెండెంట్ ఇంజనీరు వారి చేతుల మీదుగా 15-8-06తేది ఉత్తమ లైన్‌మెన్‌గా అవార్డు అందుకున్న

శ్రీ వై.వి.సురేష్ కుమార్ గారికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

తల్లిదండ్రులు : వై.వెంకటసుబ్బయ్య - పుల్లమ్మ
భార్య : కామాక్షి
కుమార్తె - కుమారుడు : వెంకటసాయి, సాయిసందీప్

## పత్రికలు

మొదటి పేజీ తరువాయి

పంచుకోవడం గమనించదగిన అంశం. వరద బాధిత ప్రాంతాలలో చాలా చోట్ల పత్రికా విలేకరులు లేనిపోని రగడ సృష్టించారని తెలుస్తున్నది. ఎమ్మెల్యేలు, మంత్రులు వరద బాధితులను పరామర్శించడానికి వచ్చినప్పుడు వారిని జనం నిలదీయడం వెనుక విలేకరుల ప్రోద్బలం వుందన్న వార్తలు ప్రభుత్వాన్ని కలవర పెడుతున్నాయి. ఆ విలేకరుల జోలికి వెళ్తే, పత్రికా స్వాతంత్ర్యం మీద దాడిగా దుష్ప్రచారం జరుగుతుంది. వదిలివేస్తే, పరిస్థితి శృతిమించి పోతున్నది. ఈ చిక్కుముడి విప్పడం ఎట్లానో ముఖ్యమంత్రికి అర్థం కావడం లేదు.

పత్రికలలో వచ్చిన వార్తల నిజానిజాలు తెలుసుకోవడానికి కలెక్టర్లతో వీడియో సమావేశం జరిపారు ముఖ్యమంత్రి. దాదాపుగా అందరు కలెక్టర్లు ఈ వార్తలు తప్పు అని తేల్చి చెప్పారు. కానీ ఆ సమావేశం తర్వాత కూడా, దాన్ని ఆధారం చేసుకుని ప్రభుత్వం మీద మరింత విస్తృతమైన దాడి మొదలు పెట్టాయి పత్రికలు.

## గిరిష్‌సంఘీపై సోనియాకు ఫిర్యాదు

వార్త దినపత్రిక అధినేత గిరిష్ సంఘీపై పిసిసి ద్వారా సోనియాగాంధీకి ఒక ఫిర్యాదు పంపినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యత్వం వంటి ఉపకారం పొందిన సంఘి, అదే కాంగ్రెస్ ప్రభుత్వంపై కత్తికట్టినట్లు వార్తలు ప్రచురిస్తున్నారని; లేనిపోని కల్పితాలతో దుష్ప్రచారం చేస్తున్నారని వీరు సోనియా గాంధీకి ఫిర్యాదు చేశారు. గిరిష్ సంఘి ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి ద్వారా కానీ, ఇతరత్రా కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేయించుకున్న పనులు, వాటి వల్ల ఆయనకు, ఆయన పరిశ్రమలకు కల్గిన లాభం ఎంత అన్న వివరాలను ఆ ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారట. ఆయన అడిగిన పనులు, బదలీలు అన్నీ చేశాము; కానీ ఆంధ్ర రాష్ట్రంలో సగం తనకు వ్రాసి ఇవ్వాలన్నట్లుగా గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు; హైటెక్ సిటీలో 250 ఎకరాల ప్రభుత్వ భూమి సాఫ్ట్‌వేర్ సంస్థలకు ఇచ్చే రేటుకు తనకు ఇవ్వాలని కోరాడు; అది సాధ్యం కాదు అని చెప్పినప్పటి నుంచి ప్రభుత్వం మీద కత్తి కట్టి, తప్పుడు వార్తలు వ్రాస్తున్నాడు; మన పార్టీ రాజ్యసభ సభ్యుడుగా వుంటూ అటువంటి ప్రచారం చేయడం వల్ల ప్రభుత్వం తరచూ ఇబ్బందుల పాలు కావలసి వస్తున్నది, అందువల్ల గిరిష్ సంఘి మీద మీరే తగు చర్య తీసుకోవాలి అని వివరించారట సోనియాగాంధీకి.

